31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 11 జనవరి 2026 పేజీలు : 8

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

- నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి
- మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, కోరుట్ల,జనవరి 10 :** పెండింగ్ కేసులను త్వరితగతిన పరిస్కరించాలని, నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం ఆకస్మికంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, నేర నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీలు, జనరల్ డైరీ, రిజిస్టర్లు,

2లో

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

- యువత మత్తు పదార్థాలకు దూరం ఉండాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కోరుట్లలో కెపిఎల్ సీజన్-6ను ప్రారంభించిన మంత్రి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 10 :** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, యువత మత్తు పదార్థాలకు దూరం ఉండాలని, క్రీడల్లో రాణించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ (కెపిఎల్) 2026 సీజన్-6 క్రికెట్ టోర్నమెంట్ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమన్వయం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ వంటి టోర్నీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని, క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, కోరుట్ల జగిత్యాల క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఇటీవల కోరుట్లలో క్రీడా మైదానానికి ప్రభుత్వ అనుమతులు మంజూరయ్యాయని, త్వరలో నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి వెల్లడించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నాయకత్వంలో పోలీసులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. కోరుట్ల అభివృద్ధికి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన సేవలు మరువలే నివని పేర్కొన్నారు. క్రీడా మైదానం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల కేసులు యువత జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మెట్పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, జిందం లక్ష్మీనారాయణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, క్రీడా నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడా కారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయిస్తా

- కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ వినూత్న ఆలోచనతో ప్రజల అభిమానం చూరగొంటున్న ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,మెట్పల్లి, జనవరి10 :** కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఉచితంగా ఇన్స్యూరెన్స్ అందిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రకటించారు. శనివారం మెట్పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి. కేటీఆర్ తరహాలో, తన స్వంత ఖర్చులతో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లందరికీ ఇన్స్యూరెన్స్ అందిసానన్నారు. ఆటోలతో పాటు టాటా మ్యాజిక్లు, గూడ్స్ వాహనాల డ్రైవర్లకు, అలాగే షాపుల్లో పనిచేసే చిన్న కార్మికులకు కూడా ఇన్స్యూరెన్స్ కల్పిస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్పల్లి మండలాలతో పాటు కోరుట్ల-మెట్పల్లి పట్టణాల్లో పనిచేస్తున్న ఆటో, టాటా న్యూజిక్, గూడ్స్ ఆటో డ్రైవర్లందరికీ ఇన్స్యూరెన్స్ అందిస్తామని తెలిపారు. అన్ని పాపుల్లో పనిచేసే కార్మికులకు, ఇతర గ్రామాల నుంచి బైక్ పై వచ్చి పాపుల్లో పని చేసే కార్మికులకు కూడా ఇన్స్యూరెన్స్ వర్తింపజేస్తామన్నారు. ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది. గ్రంది పడుతున్న ఆటో కార్మికులకు కరీంనగర్ లోని చల్మెడ హాస్పిటల్లో

2లో

## ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం

- సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 10 :** సంక్రాంతి పండగ దృష్ట్యా చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఊరికి వెళ్లే వారు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని రాత్రి వేళల్లో గస్తీని ముమ్మర చేశామని, ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలని, మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిదన్నారు. ఊరికి వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదని, బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలన్నారు. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని

2లో

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బాల గౌడ్



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 10 :** ధర్మపురి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నేరేళ్ల గ్రామ సర్పంచ్ కాసారపు బాలగౌడ్‌ను ధర్మపురి మండల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శనివారం మండలానికి చెందిన సర్పంచులు సమావేశమై నేరెళ్ల గ్రామ సర్పంచ్ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా బాల గౌడ్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన భట్ల దినేష్,ఉపాధ్యక్షులు వేముల రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాలగౌడ్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ధర్మపురి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తన ఎన్నికకు మద్దతు తెలిపిన ధర్మపురి మండల సర్పంచులకు బాలగౌడ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చిలుముల లక్ష్మణ్,రాందేని మొగిలి, గుగ్గిల మధుకర్,తౌటు జగదీష్,పందిరి అశోక్,జెల్ల బుచ్చన్న,నాయకులు సింహ రాజు ప్రసాద్ నల్ల శ్రీహరి దండవేణి గంగమల్లు,గడ్డి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయిస్తా

**మొదటి పేజీ తరువాయి...**ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని, ఈ సేవలు పూర్తిగా ఉచితంగా ఉంటాయని వెల్లడించారు. ఆటో కార్మికులందరిని ఒక గ్రూప్ గా ఏర్పాటు చేసి, వారికి హెల్త్ కార్డులు, ఇన్స్యూరెన్స్ కార్డులు అందిస్తామని తెలిపారు. పాపుల్లో పనిచేసే కార్మికులకు కూడా ప్రత్యేకంగా హెల్త్ ఇన్స్యూరెన్స్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. డ్రైవర్లకు ఇన్స్యూరెన్స్ సాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న పాత్రికేయులకు ఉచితంగా ఆక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ చేయిస్తానని ప్రకటించారు.

## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

**-ఎస్ఐ రాహుల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 10 :** సంక్రాంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట ప్రజలు గాలిపటాలు ఎగిరే వేసే సమయంలో చైనా మాంజా వాడ వద్దని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి వ్యాపారులను హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట మండలంలో పతంగులు విక్రయించే పలు జెనరల్ స్టోర్ లను ఎస్ ఐ రాహుల్ రెడ్డి తన సిబ్బందితో తనిఖీలు చేశారు.పతంగులు విక్రయించే దుకాణం దారులు, వ్యాపారస్తులు, చైనా మాంజా అమ్మ వద్దని, చైనా మాంజా వల్ల రహదారులపై వెళ్లే చిన్నారులు,ప్రజలు ప్రమాదం బారిన పడుతున్నారని ,పక్షులకు జంతువులకు కూడా హాని కలిగే ప్రమాదం ఉందని ఎవరూ చైనా మాంజా వాడ వద్దని ఎస్ ఐ తెలిపారు. దుకాణదారులు ఎవరయినా చైనా మాంజ అమ్మినట్లు తెలిసినా,చైనా మాంజ అమ్మినా ప్రజలు అట్టి వారి వివరాలు పోలీసులకు తెలుపాలని ఎస్ ఐ రాహుల్ రెడ్డి కోరారు.

## టీపీటీఎఫ్ లీగల్ అడ్వైజర్‌గా తెడ్డు రవి



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జనవరి 10 :** తెలంగాణ ప్రైవేట్ టీచర్ల ఫోరమ్ లీగల్ అడ్వైజర్‌గాఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ కు చెందిన తెడ్డు రవి నియమితులయ్యారు.ఈ మేరకు టీపీటీఎఫ్ జనరల్ సెక్రటరీ నిరుపమా సంజయ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ప్రయివేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.నూతనంగా నియమితులైన రవికి పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రికెట్ పోటీలు

**-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ విశాఖ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ టి20 క్రికెట్ లీగ్ మ్యాచ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ మేరకు వరంగల్ జిల్లాలో జరుగుతున్న క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఎమ్మెల్యే ఆర్ నాగరాజు కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి వరంగల్ క్రికెట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. హైదరాబాద్ వరంగల్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ను మంత్రి వెంకటస్వామి తిలకించారు. ఇప్పటివరకు హైదరాబాద్ లోనే ఐపిఎల్ లాంటి పోటీలు జరిగేవని జిల్లాలకు పెద్ద ప్రాధాన్యం దక్కక పోయేదని పేర్కొన్నారు. హెచ్సిఏ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకే తెలంగాణ క్రికెట్ పోటీలు పెట్టడం జరిగిందని వెంకటస్వామి అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఆదిలాబాద్ జిల్లా గెలిచిందని స్పష్టం చేశారు. అలాగే రానున్న రోజుల్లో క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వరంగల్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్ది ప్రవీణ్ గౌడ్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు సదాశివ అచ్చ వెంకటేశ్వర్లు రాము జాయింట్ సెక్రటరీ ఉపేందర్ అభినవ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**ఇతర రికార్డులను ఎస్పీసవివరంగా పరిశీలించి ,రికార్డుల నిర్వహణపై తగిన సూచనలు చేశారు. విజిబుల్ పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి సారిస్తూ,స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని, ప్రజలకు పోలీసుల అందుబాటు మరింత పెరగాలని ఆదేశించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలతో సత్సంబంధాలు,సైబర్ అవగాహన... ప్రజలతో మరింత సత్సంబంధాలు పెంచుకోవాలని,ముఖ్యంగా యువతకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాల నివారణకు పటిష్ట పెట్రోలింగ్ సంక్రాంతి పండుగ సమయంలో చాలా మంది స్వగ్రామాలకు వెళ్లడం వల్ల ఇళ్లు ఖాళీగా ఉండే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని దొంగలు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రమాదం ఉన్నందున, పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చూడాలని ఎస్సీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, కోరుట్ల, మెట్పల్లి సీఐలు సురేష్, అనిల్ కుమార్, ఎస్ఐ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం

**మొదటి పేజీ తరువాయి...** ఇతరులతో పంచుకోవద్దని, బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచవద్దన్నారు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారన్నారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలని, అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మీ మొబైల్కు నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలని, ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు అమర్చు కోవాలన్నారు. చుట్టు ప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసు కోవాలన్నారు ఇంట్లో ఎవరైనా మహి ళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలన్నారు.పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేసిన సూచనలను పాటించాలనిఎస్పీ కోరారు.

# యువత మత్తు బాట వీడి మైదానం బాట పట్టాలి

**-క్రీడలే దేశానికి భవిష్యత్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 10 :** ప్రస్తుతం ఈ తరం యువత ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనవసరపు మత్తు పదార్థాలతో పాటు ఇతర పలు చెడు వ్యసనాలకు లోనవుతున్నారని ఇలాంటి వ్యసనాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరు తమ విలువైన సమయాన్ని మంచి ఆరోగ్యం కొరకు మైదానాల్లో క్రీడల బాట పట్టాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పిలుపునిచ్చారు. వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తమ భవితకు బాటలు వేసుకోవాలని కోరారు. శనివారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగిన 19 వ రాజీవ్ గాంధీ అండర్ 19 లీగ్ టి 20 క్రికెట్ ఛాంపియన్ షిప్ 2026 ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని విజేతగా నిలిచిన హైదరాబాద్ జట్టుకు బహుమతి ప్రధానం చేసిన సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడారు.స్వర్గీయ రాజీవ్ గాంధీ క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన నేత అని గుర్తు చేశారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందు కు ఆయన చేసిన సేవలు మరువలేని వని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ అకాల మరణం దేశానికి తీరని లోటన్నారు.గత దశాబ్ద కాలంగా తెలంగాణలో క్రీడారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. సరైన మౌలిక వసతులు, ప్రోత్సాహకాలు లేక ఎంతో మంది ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు వెనుకబడ్డారని పేర్కొన్నారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఇది తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కేంద్రంగా నిలిపే దిశగా కీలక అడుగని గుర్తుచేశారు.అలాగే, సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపుతున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గురుకుల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధిస్తున్నారని చెప్పారు. పేద కుటుంబాల పిల్లలకు క్రీడలే జీవితాన్ని మార్చే ఆయుధమని పేర్కొన్నారు.ఈ లీగ్‌లో దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల జట్లు పాల్గొనడం యువతలో క్రీడల పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.ఫైనల్‌లో విజయం సాధించిన హైదరాబాద్ జట్టును ప్రత్యేకంగా అభినందించారు.క్రీడల ద్వారా క్రమ శిక్షణ,ఐక్యత,పోరాట స్ఫూర్తి పెరుగుతాయని,అదే యువతను మంచిపౌరులుగా తీర్చిదిద్దుతుందని మంత్రి అడ్లూరిలక్ష్మణ్ స్పష్టం చేశారు.

# మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరాలి

**-బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 10 :** ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరేయాలని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అధ్యక్ష తన మున్సిపల్ ఎన్నికల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో మున్సి పల్ చైర్మన్ స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోబోతు న్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో సుమారుగా 49 శాతానికి పైగా బీజేపీ ఓటు బ్యాంకు పెరగడం శుభ పరిణామం అన్నారు. గతంలో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ ఓటు బ్యాంకు ప్రస్తుత ఎన్నికల్లో కలిసి వచ్చే అంశమని పేర్కొన్నారు. వార్డుల్లో పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థిని గెలిపించు కోవడానికి సాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు,



కార్యకర్త కలిసికట్టుగా కృషి చేస్తే ఎన్ని కల్లో బీజేపీ ఘనవిజయం సాధించ నుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మీ, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్య దర్శులు సుంకేటవిజయ్, కుడుకల రఘు, అన్ని వార్డుల బీజేపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావు పేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలో సెలవులు రావ డంతో సంక్రాంతి ముందస్తు వేడుకలు ప్రధానోపాధ్యాయులు నర్మల గంగన్న ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యా యులువిద్యార్థు లతో కలిసిపాఠశాలప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, తోరణాలతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు. హరిదాసు వేషధారణ, భోగిమంటలతో సంస్కృతి, సంప్రదాయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉపా ధ్యాయులు, పాఠశాల ఆవరణలో విద్యార్థులత గాలిపటాలు ఎగరవేశారు. ఇలా పండగల ప్రాశస్థం గురించి పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో అవగాహన పెరగడంతో పాటు సమైక్యత బావం ఏర్పడుతుందని ప్రధా నోపాధ్యా యులు నర్మల గంగన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి మునీంద్ర, సిఎచ్ వనిత, ఎం శిరీష, జే భవాని, జై సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి సత్యవతి, తల్లిదండ్రు లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ లైన్లకు దూరంగా..

# సురక్షితంగా సంక్రాంతి జరుపుకోవాలి

**-టిజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 10 :** సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం ఒక సంప్రదాయమని, అయితే ఈ వేడుకల్లో విద్యుత్ పరికరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల సమీపంలో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణాపాయంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి సెలవులు 10 నుంచి 16 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వినియోగదారులు మరియు చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గాలిపటాలను కేవలం ఖాళీ ప్రదేశాల్లో, మైదానాల్లో మాత్రమే ఎగురవేయండి. విద్యుత్ తీగలు, ట్రాన్స్ ఫార్మర్లు, సబ్ స్టేషన్ల వద్ద పతంగులు ఎగురవేయడం అత్యంత ప్రమాదకరమన్నారు. పక్షులకు మరియు మనుషులకు హాని చేసే, విద్యుత్ వాహకత కలిగినచైనా మాంజాను వాడవద్దన్నారు. ఇది తెగిపోవడమే కాకుండా లైన్లు బ్రేక్ డౌన్ అవ్వడానికి కారణమవుతుందన్నారు. గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకుంటే, దానిని కర్రలతో లేదా ఇనుప పైపులతో తొలగించే ప్రయత్నం చేయవద్దన్నారు. పతంగులు లాగడానికి ప్రయత్నిస్తే తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందని, ప్రహరీ గోడలు లేని మేడలపై లేదా బాల్కనీల నుండి పతంగులు ఎగురవేయడం వల్ల కింద పడే ప్రమాదం ఉందన్నారు. మేడలపై ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడన్నారు. డాబాలకు సమాంతరంగా విద్యుత్ లైన్లు ఉండే అవకాశం ఉంటుందని, డాబాల పైకి వెళ్లి ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడదన్నారు. పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు పెద్దలు పర్యవేక్షించాలని, తెగిపడిన విద్యుత్ వైర్లను తాకకుండా పిల్లలను నియంత్రించాలన్నారు. ఒకవేళ విద్యుత్ వైర్లపై పతంగులు మాంజాలు చిక్కుకున్నా లేదా విద్యుత్ వైర్లు తెగి కింద పడినా, వాటిని తాకకుండా వెంటనే ఈ క్రింది టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించాలన్నారు. 1912 లేదా మీ సమీప విద్యుత్ కార్యాలయానికి సమాచారం అందించాలని, వినియోగదారుల శ్రేయస్సు కోసమే విద్యుత్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. విద్యుత్ నిబంధనలు పాటించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

## ఎండపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా సంగ రమేష్ యాదవ్ ఎన్నిక



**చురకలు విలేకరి ఎండపల్లి జనవరి 10 :** ఎండపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా రాజారాంపల్లి గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేస్తానని సంగ రమేష్ యాదవ్ తెలిపారు. సర్పంచ్‌ల ఐక్యతతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## శోక సమయంలో సంప్రదాయ సేవలు

**-జై భీమ్ సేవ సమితి ఆదర్శం**



**చురకలు విలేకరి ఎండపల్లి జనవరి 10 :** ఎండపల్లి మండల కేంద్రంలోని జై భీమ్‌సేవ సమితి ఎస్సీ కాలనీలో ఆదర్శ సేవలు అందిస్తూ గుర్తింపు పొందు తోంది. కాలనీలో ఎవరైనా మృతి చెందిన సందర్భంలో బాధిత కుటుంబాలకు అంత్యక్రియలు, తదిన కర్మలు తదితర సంప్రదాయ కార్యక్రమాల నిర్వహణలో సమితి సభ్యులు సహకారం అందిస్తున్నారు. దు'ఖ సమయంలో కుటుంబాలకు ధైర్యం, భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని సమితి సభ్యులు తెలిపారు. మానవత్వాన్ని చాటుతున్న ఈ సేవలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.

## శ్రీచైతన్యలో ముందస్తు సంక్రాంతి వేడుకలు






**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 10 :** వెల్గటూర్ మండలంలోని శ్రీ చైతన్య ఉన్నత ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంత్రి వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, తోరణాలతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించి హరిదాసు వేషధారణ, భోగి మంటలతో సంస్కృతి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. పతంగులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి ఉపాధ్యాయు లు రాజేశ్, సంధ్య, రజిత, నవ్య, వనజ, మల్లీశ్వరి, సమత, అంజలి, శిరీష, మానస, రజిత, మమత, అనూష, ఆండాళ్, కళ్యాణి, మంజు భార్గవి, సాహితి, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, అనిత తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాలయంలో బిజెపి శ్రేణుల ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 10 :** మొగలుల కాలంలో గుజరాత్లోని సోమనాథ్ ఆలయం గజనీ మహమ్మద్ 1026వ సంవత్సరంలో ధ్వంసం చెయబడిందని ఆ దుర్ఘటన జరిగి 1000 ఏళ్లు పూర్తి కావడంతో శనివారం ఆ దుర్ఘటనకు నిరసనగా జగిత్యాల శివ వీధిలోని శివాలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతదేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొట్టమొదటి జ్యోతిర్లింగం సోమనాథ్ ఆలయమని, ఆ ఆలయం భారతీయ సనాతన ధార్మికతకు చిహ్నామన్నారు.గజనీ మహమ్మద్ సరిపాలన కాలంలో పలుమార్లు సోమనాథ్ ఆలయాన్ని అందులోని శివలింగాన్ని పలుమార్లు ధ్వంసం చేయడానికి పూనుకున్నాడని, కాని ధ్వంసం చేయడం అతని వల్ల కాకపోవడం వల్ల ఆలయాన్ని మాత్రం ధ్వంసం చేశారన్నారు. ఆ ఆలయాన్ని స్వాతంత్ర అనంతరం అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ పునర్మించబడి నేటికీ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శివనామ స్మరణ, భజనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, జిల్లా నాయకులు మద్రిపల్లి సత్యం, కస్తూరి సత్యం, జుంబర్తి డివాకర్, రావర్తి రాజు, కాయతి శంకర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, ముద్దం రాము, జున్ను సంతోష్, నాయకులు ధర్మేందర్, గుండేటి గోపి, కడార్ల లావణ్య, బుడిది సోములక్ష్మి, మేకల లక్ష్మి, చండా రాధా కెషన్, మామిడాల రాజగోపాల్,దురిశెట్టి రమణ, నరేంద్రుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా విక్రేత అరెస్టు

**-చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-మెట్‌పల్లి ఎస్ఐ పి. కిరణ్ కుమార్**




**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 10 :** చైనా మంజా విక్రేత అదుపులోకి తీసుకున్నట్లు, చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మెట్ పల్లి ఎస్ఐ పి. కిరణ్ కుమార్ అన్నారు. శనివారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన వోడ్డెపు శ్రీకాంత్ కుమారుడు శ్రీహన్ దుబ్బవాడలోని తమ ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో గాలిపటం తెగిపడి చైనామంజా బాలుడి మెడకు చుట్టుకోని తీవ్ర రక్తస్రావమైందని, దీంతో కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి పట్టణంలోని సుల్తానపుర కాలనీకి చెందిన షేక్ సిద్దిఖ్ హుస్సేన్ తమ ఇంట్లో స్టేషనరీ వ్యాపారం నిర్వహిస్తుంటాడని, గత కొంతకాలంగా ఇతర ప్రాంతాల నుండి నిషేధిత చైనామంజాను తీసుకవచ్చి విక్రయిస్తున్నాడని తెలిపారు. అతని వద్ద నుండి నిషేధిత చైనామంజాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. నిషేధిత చైనామంజాను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చైనామంజాను విక్రయిస్తే డయల్ 100కు ఫోన్ చేసి తెలుపాలని సూచించారు.

# గోదాదేవి కళ్యాణానికి రండి

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘుకు ఆహ్వానం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 10 :** మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామంలో ఈనెల 12న జరిగే గోదాదేవి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘును శనివారం మెట్లచిట్టాపూర్ గ్రామ సర్పంచ్ సుంకెట గంగాధర్ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.మెట్‌పల్లి పట్టణంలోని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కాగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెట్లచిట్టాపూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన సుంకెట గంగాధర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మెట్ల చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం శేఖర్,వీడీసీ నాయకులు జనార్ధన్,తేలు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## బిట్స్ పిలానీ యంగ్ అచీవర్స్ అవార్డు

# అనుదీప్ ఐఏఎస్‌కు ప్రదానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 10 :** ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను జ్యూరీ కమిటీ ఎంపిక చేసి ప్రతిష్టాత్మక అవార్డులు ప్రదానం చేసింది ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఐఏఎస్ అధికారి అనుదీప్ దురిశెట్టి కి పబ్లిక్ లైఫ్ కేటగిరీలో ప్రజాసేవలో చూపిన విశేష ప్రతిభకు గాను యంగ్ అచీవర్స్ అవార్డు లభించింది ఈ అవార్డును రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అందజేశారు అనుదీప్ దురిశెట్టి ప్రస్తుతం ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీ విద్యాసంస్థ తన జీవితాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిందని అందుకు తన గురువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిర్లా గ్రూప్ సంస్థల చైర్మన్ కుమార మంగళం బిర్లా వర్చువల్‌గా పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## ఇరుముడి ధారణతో శబరిమల యాత్రకు వెళ్లిన అయ్యప్ప దీక్షాస్వాములు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప దీక్షా స్వాములు శనివారం స్థానిక భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో గురుస్వామి పెండ్యాలబాలకృష్ణ ఇరుముడి దారణ గావించడంతో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు. గురుస్వాములు మంచాల గోపాల్,సంకోజునరేష్,గండ్ర రంజిత్ రావు,పెద్దూరి భరత్, బోడకుంటి రమేష్ తోపాటు 27మంది ప్రైవేట్ బస్సులో శబరిమల యాత్రకు బయలు దేరారు. ఈ కార్యక్రమం గురుస్వామి రాజేష్, గ్రామస్థులు, యువకులు,దీక్షా స్వాముల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గాంగేయలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జనవరి 10 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిలాకోడూరు గ్రామంలో గల గాంగేయ విద్యాలయంలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు భోగి,సంక్రాంతి,కనుమ పండగల విశేషాలను వివరించారు.ఈ అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయలక్ష్మి మల్లేశం,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని యువకుని ఆత్మహత్య

**చురకలు విలేకరి,గొల్లపల్లి, జనవరి 10 :** తల్లి మందలించిందని ఆవేశంలో ఉరి వేసుకున్న సంఘటన రాపల్లిలో చోటుచేసుకుంది. గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామానికి చెందిన మారంపల్లి పవన్ కళ్యాణ్ (22) ఇంట్లోనే చీరతో ఉరి వేసుకున్నాడు. ఆరు నెలల క్రితం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, నిర్మాణానికి తన చిన్న కొడుకుకైన కళ్యాణ్ ఆర్థిక సహాయం చేయడం లేదని, తన తల్లి మారంపల్లి రాధా మందలించగా క్షణికావేశంలో తన కొత్త ఇంటిలోని దర్వాజాకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జనవరి 10 :** ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం బోగి మంటలు వేసి పతంగులను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట రమేష్, ఉపసర్పంచ్ గుంటి పుష్ప, ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు, సింగని మారుతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 10 :** ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కోరారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని వెంగళాయి పేట గ్రామంలో ఉచిత మెగాపశు వైద్య శిబిరాన్ని పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించి,పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు అందించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోకినపల్లి గోపాల్,పశు వైద్యాధికారిణి డాక్టర్ హేమలత తో కలిసి ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ.....తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,పశు వైద్య శాఖ ఆధ్వర్యం లో గ్రామాలలో మెగా పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు అన్ని రకాల చికిత్సలను ఉచితంగా అందిస్తున్నారన్నారు.అవసరమైన మందులు మండల పశు వైద్య కేంద్రంలో సరిపడా ఉన్నాయని, పశువుల చికిత్సలకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పశు వైద్య శాఖ ఆదేశాల మేరకు వారం రోజుల్లో మండలంలోని మిగతా క్లస్టర్లలో పెగడపల్లి పశు వైద్యాధికారిణి హేమలత ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తారని,ఇట్టి పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కడారి సుప్రియ - తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెట్ల కిషన్, ఉప సర్పంచ్ కుంచె రాజేందర్, వార్డ్ సభ్యులు గంగాధర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడుఅశోక్, సిసిబిసి మల్లయ్య , పశువైద్య శాఖ సూపర్వైజర్ నరసయ్య, వెటర్నరీ అసిస్టెంట్ మతిన్, ఓఎస్ వినీత్, గోపాల మిత్రలు తిరుపతి, జానీ పాషా, శంకరయ్య, వంశీ, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన

**-ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు భజన**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 10 :** మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో శనివారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమ్నాయ వర్ధిని కమిటీ నిర్వాహకులు ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి పంచాభిషేకం, సుదర్శన హోమం కార్యక్రమం జరిగింది. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 17 నుండి జనవరి 15 వరకు నెల రోజులపాటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం సహస్ర దీపార్చన కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంతో మహిమాన్వితం కలిగిన ఈ దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరసిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తల్లం శ్రీనివాస్, నల్లగొండ శ్రీనివాస్, శ్రీరంభట్ల నరహరి, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం (లచ్చు), అవధానుల శ్రీనివాస్, విష్ణుదాస్, రామడుగు సాయి శ్రీనివాస్, భయ్యాగారి రాజు, గులుకోట శ్రీకాంత్, మహావాది కృష్ణమోహన్, శ్రీరంభట్ల సంతోష, గొలుగుల శ్రీదేవి, తపిలిస్ట్ రాజేశం, ఆలయ పూజారి తిరువరంగం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడుగా విజయ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 10 :** ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడుగా పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన పర్స విజయ్ కుమార్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిటీని నియమించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఎమ్మెల్యే విజయ రమణారావు, నాయకులకు విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని విజయ్ కుమార్ తెలిపారు. విజయ్ కుమార్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. విజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 10 :** కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామంలో ఈనెల 27 నుండి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు సహకరించాలని ఆర్జీ3 జీఎం మధుసూదన్‌ను సమ్మక్క జాతర కమిటీ మరియు సర్పంచ్ పోచలు కోరారు.నూతనంగా వచ్చిన మధుసూదన్ ను గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు,జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్, సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్,మరియు అవునూరి రాజలింగు, ముకుంద శ్రావణ్,కందుల పోచాలు,జిఎం మధుసూదన్ ను ముందుగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా జాతర ప్రాంగణంలో ఫ్లోరింగ్ చేసేందుకు గాను ఇసుక ఇప్పించాలని,అలాగే విద్యుత్ దీపాలు ఇప్పించాలని జిఎంను కోరగా ఆయన ఓసీపీ వన్ పిఓ,వర్క్ షాప్ డివైపిఎంకు సిఫారసు చేశారు.

# ఉత్పత్తితోపాటు... సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

**-ఈ & యం డైరెక్టర్.... తిరుమల రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 :** సింగరేణి కార్మికులు సంస్థ ఉత్పత్తితోపాటు సంక్షేమ కార్యక్రమాలలో పాల్పంచుకోవాలని సింగరేణి ఎలక్ట్రికల్ & మెకానికల్ డైరెక్టర్ ఎం తిరుమలరావు అన్నారు. శనివారం సాయంత్రం సెటినరీ కాలనీలోని అర్జీ త్రీ జిఎం కార్యాలయంలో ఆయన. తెలంగాణ సింగరేణి ముదిరాజ్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ ఉత్పత్తితోపాటు సేవ కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా కార్మికుల్లో సత్సంబంధాలతోపాటు ఐక్యత పొందుతుందని పేర్కొన్నారు కాగా అర్జీ త్రీ జిఎం గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ మధుసూదన్ ను ఘనంగా సన్మానించడం జరిగింది కాగా కార్యక్రమంలో ఏపీ జిఎం కొలిపాక నాగేశ్వరరావు తో పాటు తెలంగాణ సింగరేణి ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు పుట్ట. రాజయ్య తుమ్మల. ఉపేందర్, ముంజం సతీష్ కుమార్, దండబోయిన శ్రీనివాస్, బాండ్ల.రమేష్, వేముల.ధర్మరాజ్ , కుమారస్వామి, కనుకయ్య, అక్కల. తిరుపతి, చొప్పరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కంఫర్ట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 10 :** కమన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీ , పతంగుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్- సౌమ్య మాట్లాడుతూ ఈ సంక్రాంతిలో సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకరరాశిలోనికి ప్రవేశించి అదేవిధంగా అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి పండగ సూర్య గమనం ఆధారంగా జరుపుకుంటాం. ఈ పండగ సమయంలో రైతు పంట చేతికి వస్తుంది. సంక్రాంతి పండగ అనగానే మనకు గుర్తుకు వచ్చేది మనకు పల్లె వాతావరణం పాడిపంటలు భోగి మంటలు పిండి వంటలు,



ముగ్గుల పోటీలు,కోడి పందేలు అని సందేశం ఇచ్చారు.పిల్లలు, ఉపాధ్యాయుల చక్కని ముగ్గులు వేశారు .పిల్లలు సంప్రదాయ దుస్తులతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమార్, రవీందర్,పర్వీన్,వహీదా,మౌనిక, సంధ్య ,జ్యోత్స్న, లక్ష్మి, శిరీష, విజయలక్ష్మి, రవళి, స్పందన, షాహనాజ్,చంద్రలేఖ, శరణ్య, మౌనిక, పిల్లలు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మహిళా సోదరీమణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పర్యవేక్షణలో నేడు ఆదివారం 11న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి శాంతినగర్ గీతాంజలి, సింధూర ఐటీఐ కళాశాల మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, కన్వీనర్ బొల్లం భూమేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల ప్రతిభను ప్రోత్సహించడానికి, సంప్రదాయాలను నిలబెట్టడానికి జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష ఈ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానించే విధంగా ప్రతి మహిళా ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆకర్షణీయమైన బహుమతులు చైర్మన్ దాసరి ఉష చేతుల మీదుగా అందిస్తామని వారు ప్రకటించారు. ఈ పోటీల్లో జిల్లాలోని మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్లు సలేంద్ర కొమరయ్య, కన్న రమేష్, నర్ల అంజయ్య, ఆసరి రాజయ్య, గంధం శేఖర్, సాగంటి కొండయ్య, సాగంటి లక్ష్మణ్, కోమల్ల ఓదేలు, ఆవుల లక్ష్మయ్య, అబ్దుల్ మాలిక్, ఏ.అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా

**-మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం**

**-కాంగ్రెస్ పార్టీ నూతన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 10 : కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇతర కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, నేతలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు తనపై అతిపెద్ద బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైనికుడి వలె కష్టపడి పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి పల్లె పల్లెనా ప్రతి వార్డు వార్డునా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కరీంనగర్లో డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేస్తామని రాజేందర్రావు ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ను అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో తో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్లో ఇక కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రాబోయే రోజుల్లో రాజేందర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలో బ్రహ్మాండంగా పార్టీ ముందుకు సాగుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు గోదారిఖనిలో మంత్రుల పర్యటన

**-పోలీసుల భారీ బందోబస్తు**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 10 : రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించనున్న బహిరంగ సభ కు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి శ్రీ రాజ్యలక్ష్మి గార్డెన్స్ మార్కండేయ కాలనీ లో గోదావరిఖని ఏసీపీ మడత. రమేష్ సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... సభా ప్రాంగణంలో వేదిక, పబ్లిక్ గ్యాలరీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు, వి ఐ పి, పబ్లిక్ వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభకు హాజరు అయ్యే వారికోసం ఏర్పాట్లు చేసిన భోజనాల ప్రాంతంలో, తదితర భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,లింగమూర్తి, మంథని సీఐ బి. రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని




చురకలు ప్రతినిధి కమాన్పూర్ జనవరి 10 : పెద్దపల్లి జిల్లా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపేటలో జరిగిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలలో జూనియర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల జూలపల్లి కి చెందిన కొత్తపల్లి హర్షిత ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా సీనియర్ విభాగంలో బొజ్జ మణి చరణ్ ద్వితీయ స్థానం పొందడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, గైడ్ టీచర్ నాగరాజు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించడం జరిగింది.జిల్లా స్థాయి కార్యక్రమంలో అకడమిక్ మానిటర్ ఆఫీసర్ షేక్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పురుషోత్తం, ఎల్టా జిల్లా అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఫౌండర్స్ ముకుందం, జగదీశ్, జె.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కె.శ్రీనివాస్,విజేతలు, గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

# జిఎంను సన్మానించిన మాజీ జీఎం



చురకలు ప్రతినిధి కమాన్పూర్ జనవరి 10 : నూతనంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన ఎస్.మధుసూదన్ గారిని శనివారం జీ.యం.కార్యాలయం నందు మాజీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు గారు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షునికి సన్మానం



చురకలు ప్రతినిధి, హుజురాబాద్ జనవరి 10 : హుజురాబాద్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన వన్నాల శివాజీని శనివారం పట్టణ బీసీ జేఏసీ ఘన సన్మానించింది. రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ శివాజీ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. బిసి జెఏసి గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. శివాజీ భవిష్యత్తులో మరిన్ని అధిరోహించాలని చందుపట్ల జనార్ధన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు వెంకన్న, వేముల అశోక్, షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ ఏఎంసి డైరెక్టర్ బండారి సదానందం, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, జర్నలిస్ట్ కేసిరెడ్డి నరసింహారెడ్డి, పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, వడ్లకొండ, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గరవేణి శ్రీకాంత్పాల్గొన్నారు.

# ఓసి సింహాగర్జనను సక్సెస్ చేయాలి

చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 10 : నేడు వరంగల్లో నిర్వహించ నున్న ఓసిల సింహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఓసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు కోరారు. శనివారం కిషన్ రెడ్డి, రాజన్నలు మాటాడుతూ ఓసిల డిమాండ్ల సాధనకోసం రెడ్డి, వైశ్య, వెలను, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడ్ కుల బంధువులందరు ఐకమత్యంతో ఉంటే డిమాండ్లు సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ఆదివారం సభకు జగిత్యాల జిల్లా నుండి ఓసి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని కిషన్ రెడ్డి, రాజన్నలు విజ్ఞప్తి చేశారు.

# నేతాజీ ఓకేషనల్ జూనియర్ కాలేజ్ సిల్వర్ జూబ్లీ సంబరాలు

**చురకలు విలేఖరి,జగిత్యాల టౌన్ జనవరి 10 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉమా శంకర్ గార్డెన్ లో నేతాజీ ఓకేషనల్ జూనియర్ కాలేజ్ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం సంబరాలు అంబరాలంటాయి. నేతాజీ ఓకేషనల్ జూనియర్ కాలేజ్ వ్యవస్థాపకులు సింగం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ప్రదర్శనలతో హల్చల్ చేయడంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విద్యావేత్తలు మాట్లాడుతూ కళాశాల 25




ఏళ్ల ప్రయాణంలో విద్యార్థులను నైపుణ్యాలతో తీర్చిదిద్దుతూ ఉన్నత శిఖరాల వైపు నడిపిన విధానాన్ని వక్తలు ప్రశంసించారు.గ్రామీణ పట్టణ నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ కళాశాల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి జీవితాల్లో స్థిర పడిన ఉదాహరణలను వారు గుర్తు చేశారు. కళాశాలలో క్వాలిటీ విద్య క్రమశిక్షణ ఫలితాలే లక్ష్యంగా ముందుకు సాగిందని రాబోయే రోజుల్లో కూడా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని" తెలిపారు. 2000 సంవత్సరంలో ప్రారంభం అయి ఇప్పటి వరకు 25 సంవత్సరాలు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ చేసుకోవడం కొత్త లోగో నేతాజీ సుభాష్ చంద్రబోస్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం వక్తలను విద్యావేత్తలను సన్మానించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,మిట్టపల్లి సుదర్శన్ రెడ్డి, కొండ లక్ష్మణ్, బండ శంకర్, నారపాక అశోక్, సింగం గంగాధర్, హరి అశోక్ కుమార్,కాశినాథం, ఏ.సి. ఎస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ పోటీలు విజయవంతం చేయండి

**-హుజురాబాద్ సి ఐ కరుణాకర్**

**-హుజురాబాద్లో..సి ఎం కప్ క్రీడాజ్యోతికి స్వాగతం పలికిన సి ఐ, క్రీడాకారులు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 10 :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ 2025- 26 క్రీడాపోటీలు విజయవంతం చేయాలని హుజురాబాద్ సి ఐ కరుణాకర్,జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షులు సొల్లు సారయ్య పిలుపునిచ్చారు. కరీంనగర్ నుండి మానకొండూర్,శంకరపట్నం మీదుగా హుజురాబాద్ చేరుకున్న సి ఎం కప్ క్రీడాజ్యోతికి శనివారం వారు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిఎం కప్ పోటీలు గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను బయటకు తీసుకువచ్చేందుకు జరుగుతున్నాయని తెలిపారు. 20ఏళ్ల లోపు క్రీడాకారులు ఒక విభాగంగా, 21 నుండి 35 ఏళ్లలోపు సీనియర్లు ఒక విభాగంగా ఎంపిక చేస్తారని తెలిపారు. మొత్తం 42 ఈవెంట్లలో ఈ క్రీడలు జరుగుతాయని, కబడ్డీ, ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్స్,హాకీ, బాస్కెట్ బాల్,ఫుట్ బాల్ ఇందులో ఉన్నాయని వివరించారు. గ్రామస్థాయిలో ఈ నెల 17,18తేదీలలో,మండల స్థాయిలో 22,23,24 తేదీలలో,అలాగే నియోజకవర్గ స్థాయిలో28,29 తేదీలలో జరుగుతాయన్నారు. ఫిబ్రవరిలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తారని, ఇందులో ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ తో ఎలాంటి సంబంధం లేదని ఎవరైనా పాల్గొని తమ సత్తా చూపే మంచి అవకాశం ఉందన్నారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి అవసరమైతే రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆడే అవకాశం ఉంటుందన్నారు. హుజురాబాద్ నుండి క్రీడా జ్యోతి జమ్మికుంట మీదుగా వీణవంక,ఇల్లందకుంటకు చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ క్రీడల అధికారి శ్రీనివాస్ గౌడ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, కె రేణుక, పత్తి రాజు, సీనియర్ క్రీడాకారుడు రాజ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అలరించిన మాడుగుల అష్టావధానం

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సౌజన్యంతో, అన్నపూర్ణ సేవా సమితి సహకారంతో దేవస్థానంలోని శేషప్ప కళా వేదికపై నిర్వహించిన బ్రహ్మశ్రీ మాడుగుల నారాయణ మూర్తి అష్టావధానం తెలుగు సాహిత్యాభిమానులకు ఒక అపూర్వ అనుభూతిని అందించింది. సంప్రదాయ అవధాన విద్యకు నేటి కాలంలో కూడా ఉన్న జీవశక్తిని, మేధో పరిపక్వతను, కవిత్వ లోతును ఈ కార్యక్రమం స్పష్టంగా చాటి చెప్పింది. అష్టావధానిగా మాడుగుల నారాయణమూర్తి ప్రదర్శించిన స్మృతి శక్తి,పదసంపత్తి,భావ నియంత్రణ, లయాత్మక ప్రవాహం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమానికి అధ్యక్షులుగా,ప్రుచాకులుగా కొరిడె విశ్వనాథశర్మ,సంగన భట్ల రామ కిష్టయ్య,జన్మించి నర్సయ్య,బక్కశెట్టి మల్లేశం,గొల్లపల్లి గణేష్,పెండ్యాల మహేందర్,చంద్రశేఖర్,రాజేశ్, మాడిశెట్టి శ్రీనివాస్,పనతుల వరలక్ష్మీ, నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ తమ ప్రశ్నలు,సమస్యలతో



అవధానానికి మేధో గౌరవాన్ని చేకూర్చారు. గుండి రాంకుమార్ చేసిన పరిచయం,వ్యాఖ్యానం కార్యక్రమాన్ని శాస్త్రీయంగా,శ్రద్ధగా భోగ శివ ప్రసాద్ నడిపించగా వేదికపై ప్రతి అంశం క్రమబద్ధంగా సాగింది. సమస్యా పూరణంలో బక్కశెట్టి మల్లేశం సూచించిన క్లిష్ట భావసమస్యకు మాడుగుల నారాయణ మూర్తి స్పందించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. సమకాలీన సమాజంలోని అవ్యవస్థ,కలియుగపు మాయ, విలువల పతనాన్ని ప్రతీకల రూపంలో ఆవిష్కరిస్తూ ఆయన చెప్పిన పద్యపంక్తులు సభను ఆలోచనలో ముంచెత్తాయి. "కలశంబౌ దుర్మదమున వలపులతో జాతిలోన వైభవ మొందన్ ,కలిమాయ కాళీమాత నిండే నిప్పుడు, పులి కడుపున పిల్లి పుట్టే పురుడుకు రండోయ్‌డ"అనే పంక్తుల్లో అర్థగర్భిత ఉపమానాలు,కాలాతీతమైన సత్యాలు ఒదిగిపోయాయి. జాతి వైభవం దుర్మదంతో మసకబారడం, కలియుగపు మాయ అగ్నిలా వ్యాపించడం, అసహజ పరిణామాలు సహజమైపోవడం వంటి భావాలను లయతో కూడిన పద్యరూపంలో మలిచిన తీరు అష్టావధాన విద్యలోని లోతును వెల్లడించింది. దత్తపదిగా జన్మించి నర్సయ్య సూచించిన జయము,రయము, భయము, హయము అనే పదాలకు స్పందనగా రూపొందిన పద్యం అష్టావ ధానంలోని కవిత్వ వైభవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. భక్తి, శౌర్యం,దుష్టశిక్షణ ,కరుణ అన్న అంశాలను నరసింహావతార ఘనతతో మేళవిస్తూ ఆయన చెప్పిన పద్యం సభలోని శ్రోతలను విశేషంగా ఆకర్షించింది. "జయము, రయము, భయము, హయమువరమై నిలిచెను భక్తితో జయమునన్ ప్రహ్లాద సౌభాగ్యమై,సురులున్ మెచ్చగా చీల్చేనే రయమునన్ శోభన్ వినాశంబుగన్, ధరలో దైత్యులలోన మహా భయమునన్ దండించే దుర్మార్గులన్,తిరమై పీఠిక నెక్కెనే హాయమునన్ శ్రీలక్ష్మీ నాథుండుగన్."ఈ పద్యంలో భక్తుడైన ప్రహ్లాదుడి విజయము,దైత్య సంహారంలో ఉగ్రరూపం,భక్తుల పట్ల కరుణతో కూడిన హయభావం అన్నీ ఒకే భావ ప్రవాహంగా సాగాయి. పద్య నిర్మాణంలో లయ,ప్రాస,భావ సమన్వయం అద్భుతంగా కుదిరాయి. వర్ణన అంశంలో గాజుల మహేందర్ సూచించిన రాముని వనవాస దీక్షలో శబరి ఎదిరిచూపును అష్టావధాని హృద్యంగా చిత్రించారు. శబరి మాతృ హృదయం,వత్సలత్వం ,భక్తితో కూడిన సేవను కవిత్వంగా మలచిన తీరు శ్రోతల హృదయాలను తాకింది. "పురుడును పోసి పెంచగను భోగము తల్లిగ వత్సలత్వమున్,కరుణను జూపి రాఘవుని కమ్మని పండ్లను తెచ్చి మెచ్చుచున్,తరుణుల మాతృ సేవనం ధైర్యము పిల్లల రక్ష తోడుగన్,వరమిదే జాతి లక్షణము వర్ధిల్లెగ శబరీ ప్రవాహమున్."ఈ పద్యంలో శబరి పాత్రను కేవలం పురాణ గాథగా కాకుండా, జాతి లక్షణంగా,మానవీయ విలువల ప్రతీకగా ఆవిష్కరించిన తీరు ప్రశంసనీయంగా నిలిచింది. ఆశువుగా గొల్లపల్లి గణేష్ ఇచ్చిన "అంతర్జాలం మొత్తం ఆగిపోతే" అనే సమకాలీన అంశంపై స్పందించిన అష్టావధాని పద్యరూప ఆలోచన నేటి సమాజపు వాస్తవాన్ని వ్యంగ్యంగా ప్రతిబింబించింది.

# ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం,జనవరి 10 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం వ్యవసాయ శాఖ ఏవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగుకు ప్రభుత్వం సబ్సిడిలు అందిస్తుందని, ఎకరానికి నాలుగేళ్ల వరకు రూ. 4200 సహాయాన్ని అందిస్తారని, ఆయిల్ ఫాం సాగుతో 30 ఏళ్ల వరకు దిగుబడి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వినోద్, రైతులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి,ఎండపల్లి,జనవరి 10 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ మాల సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గుమ్మడి లక్ష్మినారాయణ ,ఉపాధ్యక్షుడిగా మన్నే రమేష్ ఎన్నికయ్యారు. తమ పై నమ్మకంతో మాల కుల సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న మాల సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలుంటే చెప్పండి సత్వరమే పరిష్కరిస్తాం

**-విద్యుత్‌శాఖ మెటపల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్**




**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 10 :** సమస్యలుంటే నేరుగా తెలియజేస్తే వాటిని సత్వరమే పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ మెటపల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ శనివారం తెలిపారుపట్టణ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ రోడ్ ఇందిరమ్మ కాలనీ ముత్యాలవాడ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ నేతృత్వంలో విద్యుత్ అధికారులు ఆయా వార్డుల్లో తిరిగి వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యుత్ వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయా ప్రాంతాల్లో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలపై వివరాలు సేకరించి వాటి పరిష్కారానికి సిబ్బందికి తగిన సూచనలు చేశారు అలాగే గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారు లను కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ఏడీఈ భూమేశ్వర్ ఏఈ శ్యామ్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 10 :** గ్రామాల్లో ఏదైనా విద్యుత్ ఉన్నచో వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మంథని ఎన్ పి డి సి ఎల్. ఏ డి ఈ వెంకట్ అన్నారు. శనివారం రామగిరి మండలం లోని పొన్నూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షతన విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పన్నూరు గ్రామంలో ఐరన్ విద్యుత్ ఫోన్లను విరిగిన కరెంట్ స్తంభాలను తోపాటు వివిధ సమస్యలను గ్రామంలో తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా విద్యుత్ సమస్య ఉన్నచో అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకొని సరిత గతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నదేమి లేదు

**-హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో బి ఆర్ ఎస్ గెలుపు ఖాయం**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కౌశిక్ సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరిన "భీమగోని"**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 10 :** కేంద్రంలో బీజేపీ పాలన లో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, ప్రజలు చెల్లిస్తున్న పన్నుల మొత్తాన్ని కూడా రాష్ట్ర అభివృద్ధికి కేటాయించడం లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. హుజురాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)లో చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం పార్టీ కండువా సురేష్ కు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలుకావడం లేదన్నారు. గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. రైతులు, పేదలు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని స్థితికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయని, తెలంగాణకు ఎలాంటి న్యాయం జరగలేదని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గట్టిగా అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని కొనసాగించిందని, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకుడు భీమగోని సురేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని నమ్మి పార్టీలో చేరామని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రైతుల మన్ననలు పొందుతున్నారని, ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిరంతరం నిలదీస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడితోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి పార్టీ కండువా కప్పుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నేతలు కొలిపాక శ్రీనివాస్, ప్రభావతి రెడ్డి, కళ్లేపల్లి రమాదేవి, వెలగందుల విక్కీ, భూసారపు వెంకటేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సాంస్కృతిక వైభవం మేడారం జాతర

మేడారం జాతర చరిత్రలో ప్రతి ఒక్కరికి తెలిసేలా.. వన దేవతల గద్దెలు, జంపన్న వాగు ఆధునీకరణ పనులు తరతరాలు నిలిచేలా ప్రజా ప్రభుత్వం సిద్ధం చేయిస్తున్నది. ఆసియా ఖండం లోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా పేర్కొనబడిన "సమ్మక్క -- సారలమ్మ మేడారం మహా జాతర" ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ పౌర్ణమి రోజులలో జరుగుతుంది. దశాబ్దాల కాలం నుండి బుధ, గురు, శుక్ర, శని వారాలలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నా ఆచారం. ఈ మహా జాతరను "తెలంగాణా కుంభమేళా"గా పేర్కొంటారు. ఈ జాతరకు లక్షలాది మంది తరలివస్తారు. కోరిక కోర్కెలు తీర్చే అమ్మవార్లకు ఘనమైన పూజలు చేస్తారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరకు ఈసారి మేడారం పున:నిర్మాణం పనుల వలన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఘన కీర్తి**

తెలుగు జాతి చరిత్రలో కాకతీయ సామ్రాజాన్ని స్వర్ణయుగంగాను, మహోజ్వల ఘట్టంగాను పేర్కొంటారు. చరిత్ర పరిశీలిస్తే కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఓరుగల్లును రాజధానిగా చేసుకొని పరిపాలించిన కాలంలో ఆదివాసీలు తమ స్వేచ్ఛ, స్వాతంత్ర్యల కొరకు పోరాటం చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆదివాసీ హక్కులను కాపాడిన వీరవనితలుగా సమ్మక్క -- సారలమ్మలు చరిత్రలో ప్రసిద్ధిపొందారు. వారి బలిదానాలనే నేడు "మేడారం మహా జాతరగా"నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

**గతంలో చూసిన మేడారానికి.. ప్రస్తుతానికి ఎంతో తేడా**

ఎట్లున్న మేడారం ఎట్ల మారింది. నేడు మేడారం స్వరూపం పూర్తిగా మారిపోయింది. నాటి మేడారానికి నేటి



మేడారానికి ఎంతో తేడా కనిపిస్తోంది. భక్తులు మెచ్చేలా..మురిసేలా...రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర నిర్వహణకు అవసరమైన అభివృద్ధి పనులు భారీ స్థాయిలో చేపట్టారు. ఆదివాసీ పెద్దలు, పూజారుల సంఘం సంపూర్ణ ఆమోదంతోనే మేడారం అభివృద్ధి పునర్నిర్మాణ పనుల కు ప్రజా ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. జాతర నిర్వహణకు అవసరమైన వసతుల కల్పన, అభివృద్ధి పనులు అద్భుతంగా చేపడుతోంది. మేడారం సమ్మక్క-- సారలమ్మ మహా జాతరకు విస్తృత ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. మేడారం ధగ ధగా మెరుస్తోంది. ఏర్పాట్లు, అభివృద్ధి పనులను చూసి భక్తులు మురిసిపోతున్నారు. కొత్త సొగబులు..కాంతులు వారిని కట్టిపడేస్తున్నాయి. గత పాలకులు ప్రతి సారి జాతర వచ్చిందంటే కోట్లాది రూపాయలు వెచ్చించి తాత్కాలికంగా అభివృద్ధి పనులు, వసతులు కల్పించేవారు. ప్రతీ సారి ఇదే జరుగుతుండేది.

**శాశ్వత నిర్మాణాలు..**

వందల ఏళ్లపాటు చెక్కుచెదరకుండా నిలిచేలా గద్దెల శాశ్వత పున: నిర్మాణం పనులు చేపట్టింది. జనవరి ఐదో తేదీ నాటికి పనులన్నీ పూర్తి చేసేందుకు రాత్రింభవళ్లు అధికార యంత్రాంగం శ్రమిస్తోంది. గద్దెల విస్తరణ, ఆలయ ప్రాంగణం చుట్టూ గ్రానైట్ రాతి ప్రాకార నిర్మాణం, స్వాగత తోరణాల ఏర్పాటు పనులు తుది దశలో వేగంగా సాగుతున్నాయి.

**పిల్లర్లపై సంస్కృతి, ఆచారాలు, చరిత్ర..**

మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ ఫిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, చరిత్రను తీర్చిదిద్దారు. మార్బుల్ శిలలతో గద్దెలూ జంపన్న వాగు సుందరీకరణ, డ్రైనేజీ వ్యవస్థలు, ఫ్లడ్ మేనేజ్‌మెంట్, 60 అడుగుల నుంచి నాలుగు లైన్లకు రోడ్ల విస్తరణ, క్యూ లైన్లు, సత్రాలు, వాచ్ టవర్లు, గ్రీనరీ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మరోవైపు జాతర సజావుగా సాగేందుకు మహా కుంభమేళాలో భాగస్వాములైన నిపుణుల బృందం మేడారానికి చేరుకుని జాతర జరిగే ప్రాంతం, అక్కడికి దారి తీసే మార్గాలు, జాతర రద్దీ ఉండే ఉప ఆలయాలను సందర్శించి..అధికారులకు తగిన సూచనలు..సలహాలు చేసింది. ఈసారి జాతరకొచ్చే భక్తులకు పార్కింగ్ సమస్య తలెత్తకుండా గద్దెల సమీపం లోనే ఏక కాలంలో వేల వాహనాల పార్కింగ్‌కు అధికారులు చర్యలు చేపట్టారు. ఆ నాలుగు రోజులూ డ్రోన్‌షో ప్రత్యేక ఆకర్షణ కానున్నది. ఎక్కడ నిర్వహించా లో త్వరలో నిర్ణయం తీసుకుంటారు. జాతరపై సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డాక్యుమెంటరీ కూడా రూపొందిస్తున్నారు.

**మేడారం సమగ్రాభివృద్ధికి 251 కోట్ల రూపాయల మంజూరు..**

మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం రూ. 251 కోట్లతో మేడారం సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. గద్దెల విస్తరణకే రూ. 101 కోట్లు కేటాయించింది. 4,000 టన్నుల గ్రానైట్‌తో గద్దెల ప్రాంగణ నిర్మాణ పనులు చేపట్టారు. 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన 7,000కి పైగా శిల్పాలు, 930 ఏళ్ల కోయల తాళపత్ర గ్రంథల ఆధారంగా శిల్ప రూపకల్పన చేశారు. 46 స్తంభాలతో 271 చ.మీ విస్తీర్ణంలో ప్రాకారం, 8 స్తంభాలతో వృత్తాకార గద్దె నిర్మాణం చేపట్టారు. 40 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు, 30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలు, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న చెట్లను తొలగించకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బండారి, మర్రి, వెదురు, వేప, ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షలు ఇక్కడ ఉన్నాయి. 140 రకాల ఆయుర్వేద మొక్కల నాటనున్నారు. పూజారుల సంఘం ఆమోదంతోనే అన్ని పనులు జరుగుతున్నాయి. మేడారం నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం నిర్మిస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నారు.

## కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 10 :** జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్ శనివారం ఆకస్మికంగా కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని నేర నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీలు జనరల్ డైరీ రిజిస్టర్లు సహా ఇతర రికార్డులను ఎస్పీ సవివ రంగా పరిశీలించి రికార్డుల నిర్వహణపై తగిన సూచనలు చేశారు విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని ప్రజలకు పోలీసుల అందుబాటు మరింత పెరగాలని ఆదేశించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండా లని స్పష్టం చేశారు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజలతో సత్సం బంధాలు మరింత మెరుగు పరుచుకోవాలని ముఖ్యంగా యువతకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారుసంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి సంక్రాంతి పండుగ సమ యంలో అనేక మంది స్వగ్రామాలకు వెళ్లే అవకాశముండటంతో ఇళ్లు ఖాళీగా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని దీనిని దొంగలు తమకు అనుకూలంగా మలుచు కునే ప్రమాదం ఉన్నందున పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు కోరుట్ల మెట్‌పల్లి సీఐలు సురేష్ బాబు అనిల్ కుమార్ ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల ,జనవరి 10 :** జగిత్యాల జిల్లా వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు పద్మనాయక కల్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు, భోగి మంటల కార్యక్రమాల సందర్భంగా ముగ్గుల పోటీల్లో సీనియర్ విభాగంలో యాచమనేని పవిత్ర, అయిల్నేని కవిత, అల్లాల మానస ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. జూనియర్స్ విభాగంలో సురభి లాస్య, కనపర్తి సాయి శ్రీజ, దన్నపునేని ప్రగ్నిక సబ్ జూనియర్స్ విభాగంలో నర్నేని ఆరోహిణి, తూకుంట్ల సమన్విక, బోయినపల్లి జాన్వీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులుఅయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు , యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్, పునుగోటి సురేందర్ రావు , మహిళా సభ్యులు బోయినపల్లి హరిప్రియ , అయిల్నేని శ్రీలత సలహా మండలి సభ్యులు, వొద్దినేని పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రామచందర్ రావు, మహిళా సభ్యులు సుమారు 300 మంది పాల్గొన్నారు.